Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 84 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

బుధవారం, 1 - 10 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## 26/11 దాడుల తర్వాత పాక్‌తో యుద్ధం వద్దని చెప్పిన ఆమెరికా.. చిదంబరం వెల్లడి



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 26/11 ముంబై ఉగ్రదాడులపై కేంద్ర హోం శాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కీలక సమాచారాన్ని వెల్లడించారు. ముంబై దాడుల అనంతరం తాను కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం నుంచి పాక్‌పై ప్రతిదాడికి అడ్డుపడిన పరిస్థితులను ఆయన ఒక ఇంటర్వ్యూలో వివరించారు. ముంబై ఉగ్రదాడుల అనంతరం పాకిస్థాన్‌పై సైనిక చర్యకు ఆలోచించినప్పటికీ అంతర్జాతీయ ఒత్తిడులు, ముఖ్యంగా అమెరికా నుంచి వచ్చిన ఒత్తిళ్ల కారణంగా ఆ నిర్ణయం నిలిచిపోయిందని చెప్పారు. అప్పట్లో పాకిస్థాన్‌పై దాడి చేయాలని తన మనసులో ఉందని, అయితే సైనిక చర్యకు దిగరాదని యూపీఏ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

**యుద్ధం వద్దన్న అంతర్జాతీయ సమాజం**

ముంబై ఉగ్రదాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోయిన కొద్ది రోజులకే కేంద్ర హోం మంత్రిగా పి.చిదంబరం బాధ్యతలు చేపట్టారు. అప్పుడు ప్రపంచం అంతా యుద్ధం ప్రారంభించవద్దని చెప్ప దానికి ఢిల్లీకి వస్తోందని, నాటి అమెరికా విదేశాంగ కార్యదర్శి కండోలిజా రైస్ ప్రత్యేకంగా తనను, ప్రధానిని కలిసేందుకు ఢిల్లీకి వచ్చారని చెప్పారు. యుద్ధంపై ముందుకు వెళ్లొద్దని తమను కోరారని వెల్లడించారు. పాకిస్థాన్‌కు బదులు చెప్పాలని తన మనసులో ఉందని, దీనిపై ప్రధానమంత్రి, ఇతర ముఖ్య వ్యక్తులతో చర్చించానని చెప్పారు. అయితే భౌతికంగా కాకుండా దౌత్య మార్గాలను ఉపయోగించాలని చివరికి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

**బీజేపీ స్పందన**

చిదంబరం వ్యాఖ్యలపై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా స్పందించారు. ముంబై దాడుల అనంతరం హోం మంత్రి భాధ్యతలు తీసుకునేందుకు తొలుత చిదంబరం నిరాకరించారని, పాకిస్థాన్‌పై మిలటరీ చర్యను ఆయన కోరుకున్నప్పటికీ ఆయనపై ఇతరులు విజయం సాధించారని అన్నారు. పాక్‌పై ప్రతీకార చర్యలను కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ అడ్డుకున్నారా, ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అడ్డుకున్నారా అని ఆయన ప్రశ్నించారు. యూపీఏ ప్రభుత్వంపై కండోలిజా రైస్ ప్రభావం ఉన్నట్టు కనిపిస్తోందన్నారు.

**2008 నవంబర్ 8న ఏం జరిగిందంటే..**

2008 నవంబర్ 8న ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబాకు చెందిన 10 మంది పాక్ ఉగ్రవాదులు ముంబైలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకకాలంగా దాడులకు దిగారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ రైల్వే స్టేషన్, ఒబెరాయ్ ట్రిడెంట్, తాజ్ మహల్ ప్యాలెస్ అండ్ టవర్ హోటల్, కామా ఆసుపత్రి, నారిమన్ హౌస్‌లపై విరుచుకు పడ్డారు. ఈ దాడుల్లో 175 మంది ప్రాణాలు కోల్పోగా, 308 మంది గాయపడ్డారు. లష్కరే ఉగ్రవాది అజ్మల్ కసబ్ ఒక్కరే ముంబై పోలీసులకు పట్టుబడగా, 2012లో అతన్ని ఉరి తీశారు.

## కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు.. ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరనుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశిం చారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మత్స్యకారులకు మంత్రి అచ్చెన్న కీలక సూచన

**అమరావతి, (రాజధాని వార్తలు):** చేపల వేట సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, మత్స్య శాఖాల మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీలంక నావికాదళం విడుదల చేసిన ఏపీకి చెందిన నలుగురు మత్స్యకారులు మంగళవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు కలిశారు. తమ విడుదల కోసం ప్రభుత్వం చేసిన కృషి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీలంక నుంచి ఈ మత్స్యకారులు.. కాకినాడ స్వస్థలం చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి.. ఆనందం వ్యక్తం చేశారు. తమ విడుదలకు సహాయ సహకారాలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు.. ఈ ఏడాది ఆగస్టు మాసం ప్రారంభంలో వ్యాపార నిమిత్తం తమిళనాడులోని నాగపట్టణం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు.. శ్రీలంక ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో వారిని శ్రీలంక నావిక దళ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ అంశాన్ని మత్స్యకారుల కుటుంబ సభ్యులు.. రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నేత సానా సతీష్ ద్వారా వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిని సీఎం



చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు. సీఎం చంద్రబాబు వెంటనే రంగంలోకి దిగి.. న్యూఢిల్లీలోని ఏపీ రెసిడెన్స్ కమిషనర్ అర్జా శ్రీకాంత్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యూఢిల్లీలోని శ్రీలంక ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహించి.. వారిని విడుదల చేసేందుకు మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం వారు ఇటీవల న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆ తర్వాత వారి స్వస్థలం కాకినాడకు చేరుకున్నారు. వారు ఇంటికి చేరుకోవడంతో.. ఆ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. దాంతో తమ విడుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మత్స్యకారులు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుంది : కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిరంతరంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. గురువారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తి చేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు.



ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయ్ కుమార్, టిడిపి – రసూల్, వై ఎస్ ఆర్ సి పి – వెంకట శేషయ్య, కాంగ్రెస్ – బాల సుధాకర్, బీఎస్పీ – శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.

## 'నా బీసీ' మాటలు అర్థరహితం.. జగన్‌పై మంత్రి పార్థసారథి సెటైర్లు



**అమరావతి, (రాజధాని వార్తలు):** నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్నిబట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ ఆరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు. వైసీపీలో బీసీలకు న్యాయం జరిగే పరిస్థితి లేనేలేదన్నారు. గతంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కేవలం నామమాత్రంగా కుర్చీలకు పరిమితం చేశారని మండిపడ్డారు. కొంతమందికి కుర్చీలు కూడా లేకుండా చేసి బీసీ కార్పొరేషన్ చైర్మన్లను అవమానించిన వైసీపీ తీరును ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు సామాజిక గౌరవం పెంచే విధంగా ప్రజలందరూ కూడా ఆలోచన చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏ రాష్ట్రంలో కూడా మద్యం దుకాణాలు బీసీలకు కేటాయించిన దాఖలాలు లేవన్నారు.

## టెంపుల్స్ బదులు టాయిలెట్స్ కట్టమంటారా... షర్మిలపై మంత్రి ఆనం ఫైర్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గడిచిన ఐదేళ్లలో దేవాదాయ శాఖ ఎక్కడ ఉందో అర్థం కాలేదని.. భగవంతుడికి భద్రత లేకుండా పాలన సాగిందని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అంతర్వేదిలో రథం కాల్చివేశారని..నాయుడుపేటలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. అనేక దుర్మార్గాలు చేశారని... సనాతన ధర్మాన్ని మంట కలిపారని విమర్శించారు. ప్రస్తుతం అందరూ పవిత్రంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ పరిరక్షణ కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్నామన్నారు. విజయవాడ దుర్గా ఆలయంలో దేదీప్యంగా పూజలు జరుగుతున్నాయని.. భక్తులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. వేదాన్ని రక్షించుకోవాలని, నేర్చుకున్న వారికి వేతనం ఇస్తున్నామని తెలిపారు. పాలకవర్గం, అధికారులు.. ఆగమ పండితుల ఆదేశాల మేరకే పని చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పూజలు లేని ఆలయాలను దూపదీప నైవేద్యం పథకం కింద పరిరక్షిస్తున్నామని తెలిపారు. భగవన్ నామస్మరణ కోసం ఆలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాదాయ శాఖను ప్రక్షాళన చేస్తున్నామని... 476 ఆలయాలకు పాలకవర్గం ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20 కోట్లు ఆదాయం ఉన్న ఆలయాలు ఎనిమిది ఉన్నాయని.. పాలకవర్గం నియామకానికి ఉత్తర్వులు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు బాగోలేవని... మతాన్ని తప్పుపట్టే విధంగా ప్రకటన చేయడం దురదృష్టకరం, బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇద్దరు బిడ్డలు హిందూ మతాన్ని విమర్శించడం బాధాకరమన్నారు. హిందూ మతాన్ని కించ పరిచేలా రాష్ట్రంలో జగన్ పాలన సాగిందని వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మాన్ని సనాతన ఆచారాలు మరిచిపోయారన్నారు. ఆలయాలకు బదులుగా టాయిలెట్లు కట్టమంటూ కించపరిచే విధంగా మాట్లాడటానికి సిగ్గుగా లేదా అంటూ ఫైర్ అయ్యారు. 1000 ఆలయాలు కట్టిస్తామని తాము చెబితే, షర్మిల టాయిలెట్లు కట్టమని మాట్లాడటం హిందువులని కించపరిచడమే అని అన్నారు. 'మీ భావం అర్థం కావడం లేదు. సుపరిపాలనలో అన్ని కులాలను గౌరవిస్తాం' అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.





న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌ని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో నిర్మాణంలో కానున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం నమూనా

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి

## - లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు : మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పోరాట కమిటీ డిమాండ్










**అమలాపురం, (రాజధాని వార్తలు):** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి. కామనగరువు మెడికల్ కళాశాలలో త్వరితన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలి. డిమాండ్ చేస్తూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వ ర్యంలో నేడు కామనగరువు మెడికల్ కళాశాల వద్ద నిరసన ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించి జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతికి వినతి పత్రం అందిం చడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయ కులు సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కే సత్తిబాబు పి డి ఎస్ యు రాష్ట్ర ఉ పాధ్యక్షులు రేవు తిరుపతిరావు కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టి బత్తుల తులసిరావుసిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ టీవీ సుబ్బారావు దళిత స్త్రీ శక్తి మహిళా సంఘం కొంకి రాజామణి బిఎస్పి నాయకులు పొలమూరు మోహన్‌బాబు పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయ కులు అమలాదాసు బాబురావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన మెడికల్ కళాశాలల పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ (పిపిపి) విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసా గించాలని దేశంలో ఎక్కడ లేని విధంగా వైద్య విద్యను పిపిపి పద్ధతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు. విలువైన ప్రజాధనాన్ని ప్రైవేట్ వారికి అతి చౌకగా కట్టబెట్టే పిపిపి విధానం వైద్య రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించడంలో భాగమని వక్తలు విమర్శించారు. పిపిపి విధానానికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు చేస్తున్న ఐక్య ఉద్యమాలకు రాజకీయపార్టీలు, మేధావులు అండగా నిలవాలని నిర్ణయించారు. ప్రభుత్వ రంగంలో ప్రారంభమైన కళా శాలలను ప్రైవేట్పరం చేయడం దారుణమని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానానికి కొత్త భాష్యం చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని, ప్రభుత్వ రం గంలోనే ఉంటుందని, కేవలం నిర్మాణాలు మాత్రమే ప్రైవేట్ చేస్తోందని చెప్పి సమర్ధించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలి పారు. గత ప్రభుత్వం అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామంలో నిర్మాణం చేపట్టినటువంటి మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణాలను కొంత వరకు పూర్తి చేసిందని, వాటిని చూపకుండా ఖాళీ స్థలాలను చూపిస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పరం చేయాలనుకున్న కళాశాలలు 30 నుంచి 50శాతం నిర్మాణం పూర్తయ్యాయని వివరించారు. ప్రజా ధనంతో సేకరిం చిన స్థలాలను, నిర్మాణాలను అతి చౌకగా ప్రైవేట్ వారికి అప్ప గించే ఈ విధానం ప్రభుత్వ సొమ్మును పెట్టుబడీదారుల పరం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 శాతం వాటాతో నిర్మించిన ఈ భవనాలను ప్రైవేట్ వారికి 60 ఏళ్లకు లీజుకు ఇవ్వాలనే నిర్ణయాన్ని వెంటనే ఉ పసంహరించుకోవాలన్నారు. ఐదు వేల కోట్లు ఒకేసారి గానీ, లేదా రాష్ట్ర బడ్జెట్లో ఏడాదికి రూ.600కోట్లు కేటాయిస్తే ఐదేళ్లల్లో ఈ భవనాలు పూర్తవుతాయని సూచించారు. విద్య, వైద్యం ప్రభుత్వ అధీనంలో ఉంటేనే మానవ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వ పిపిపి విధానానికి వ్యతిరకంగా ప్రజలు, విద్యార్థులు, యువత ముందుకొస్తున్నారని చెప్పారు. స్థానికంగా ఎక్కడిక్కడ ప్రజా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆస్తిని కాపాడుకోవాలని కోరారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో సమనసలో నిర్మాణం చేపడు తున్నటువంటి మెడికల్ కళాశాలలో కాపాడుకునేందుకు అందరూ ఐక్యమత్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు అనంతరం జాయింట్ కలెక్టర్ నిశాంతికి వినత పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల ఏ రవి వై రాజేష్ జివి రమణ దళిత స్త్రీ శక్తి నాయకురాలు కొంకు రాజమణి మాల మహానాడు నాయకులు గడ్డ వెంకటేశ్వరరావు సిఐటి నాయకురాలు టి నాగ వరలక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సకిలే సూర్యనారాయణ తాడి శ్రీరామ్ మూర్తి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు జిల్లా ఉపాధ్యక్షులు బుంగ సత్యనారాయణ మనో హర్ అమలదాసు బాబురావు చెల్లింగి త్రిమూర్తులు యువజన నాయకులు రమేష్ కుమార్ హరీష్ కుమార్ అంగన్వాడి జిల్లా ట్రెజరర్ పి అమూల్య భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మోహనరావు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కే ప్రణీత్ సాయి కే శంకర్ శీలం. వెంకటేష్, గంటి చిరంజీవి గుడాల. వెంకటరమణ, పుల్లెల. ఆనంద్. తదితరులు పాల్గొన్నారు.

# థార్ గ్యాంగ్ కదలికల నేపథ్యంలో విస్తృత వాహన తనిఖీలు చేస్తున్న సీఐ భీమరాజు





**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా...కొత్తపేట సబ్ డివిజన్...పి.గన్నవరం, (రాజధాని వార్తలు):** సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జల్లెడ పడుతున్న పోలీసులు. ఇటీవల థార్ గ్యాంగ్ కదలికలు ఈ చుట్టుపక్కల జిల్లాల్లో ఉండడంతో అప్రమత్తమై వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కొత్తపేట సబ్ డివిజన్ డిఎస్పిసుంకర మురళీమోహన్ పర్యవేక్షణలోసర్కిల్ పరిధిలో ఒక్కసారిగా వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు. దసరా నేపథ్యంలో బంధువులు ఇంటికి వెళ్లే సందర్భంలో ఇంటిలో విలువైన వస్తువులు, డబ్బు, బంగారం పెట్టుకోకూడదని మనవి. అర్ధరాత్రి సమయంలో ప్రయాణాలు చేసేవారు అపరిచిత వ్యక్తులుగా ఎవరైనా కనిపిస్తే




వాహనాన్ని ఆపితే కచ్చితంగా ఆపవద్దు. మీకు అనుమానంగా ఉంటే పోలీస్ వారికి సమాచారం తెలియజేయవలసిందిగా కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలందించాలి

## - ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**కొత్తపేట, (రాజధాని వార్తలు):** కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి పను లపై కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆసుపత్రి కమిటీ సభ్యులు డాక్టర్లు మరియు సిబ్బందితో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరుతూ అందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వవలసినదిగా సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిపై దృష్టి సారించి అభివృద్ధి కమిటీ సభ్యులతో మొదటి సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ప్రకారం 5 లక్షలు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచ డంతో పాటు శానిటేషన్ శుభ్రపరిచారు. 10 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. కుక్క కరిచిన పాము తేలు తదితర విష ప్రాణుల నుండి రక్షించేందుకు మందులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. గుండెపోటుకు సంబంధించి రూ 50 వేలు ఖరీదు చేసే ఇంజక్షన్లు అందుబాటులోకి తీసుకొచ్చా మని అవి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల వానపల్లి గ్రామానికి చెందిన ఒక పేషెంట్‌కు సకాలంలో ఇంజక్షన్ అం దించి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు.గత ప్రభు త్వంలో ప్రభుత్వాసుపత్రిని నిర్లక్ష్యం చేయడం కారణంగా డాక్టర్లు లేకపోవడం రోగుల సంఖ్య తగ్గిపోవడంతో ఏరియా ఆసుపత్రిగా ఉన్న కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి సి హెచ్ సి ఆసుపత్రిగా మార్చారని దానిని తిరిగి ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో డాక్టర్లను నియ మించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన డయాలసిస్ సెంటర్‌ను పూర్తి చేసి అందుకు అవ సరమైన సామాగ్రికి నిధులు మంజూరు చేయించి త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే తెలిపారు.రోగులకు మెరుగైన సేవలందించి ప్రజలకు సహకరించి ఆసుపత్రి అభివృ ద్ధిలో తోడ్పాటు ఇవ్వవలసిందిగా డాక్టర్లను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కంఠంశెట్టి శ్రీనివాస్ పల్లి కొండ సుధీర్ చిట్టూరి లక్ష్మీతో పాటు బూసి జయలక్ష్మి భాస్కర రావు ముత్యాల బాబ్జి ధర్నాల రామకృష్ణ పల్లి ఏసు గుబ్బల మూర్తి రెడ్డి తాతాజీ బండారు వీరబాబు గనిశెట్టి వీరేష్ యల్లమెల్లి జగన్మోహన్ మిద్దె ఆదినారాయణ దేవపాటి వెంకటేశ్వరరావు ముద్రగడ సుబ్బారావు తమ్మన సాయిప్రసాద్ నిమ్మకాయల చిన్న దూనబోయిన ప్రదీప్ టీ.రాజు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.


# ప్రజా కేంద్రీకృత పోలీసింగ్‌కు ప్రాధాన్యం : డీజీపీ జితేందర్



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** విధి నిర్వహణలో పోలీస్ అధికా రులు ప్రజా కేంద్రీకృత పోలీసింగ్(సిటిజెన్ సెంట్రిక్ పోలీసింగ్)కు ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ జితేందర్ అభిప్రాయపడ్డారు. పదవీ విరమణ సందర్భంగా డీజీపీ కార్యాలయంలో మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర డీజీపీగా 14 నెలలు పని చేసినందుకు గర్వపడుతున్నానన్నారు. తాను డీజీపీగా ఉ న్న సమయంలోనే.. ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంలో తెలంగాణ పోలీస్ విభాగం దేశంలోనే మొదటి స్థానంలో నిలవ డం సంతోషంగా ఉందని చెప్పారు. డీజీపీ కార్యాలయ ఉద్యోగులు సమర్థంగా పనిచేస్తేనే రాష్ట్ర పోలీసకు మంచి గుర్తింపు లభిస్తుం దని ఆయన అన్నారు. కాగా, అగ్నిమాపక శాఖ డీజీగా విక్రం సింగ్ మాన్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఆ శాఖ డీజీగా కొనసాగిన వై. నాగిరెడ్డి నుంచి సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

# సీఎం రేవంత్‌తో మాట్లాడి హ్యామ్ విధానం తెస్తాం : రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత దెబ్బ తిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టాలని తన శాఖ అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆదేశించారు. శాశ్వత పనులు చేపట్ట డానికి మరోమారు క్షేత్రస్థాయిలో సర్వే జరపాలని సూచించారు. తన శాఖ పరిధిలోని రోడ్ల పురోగతిపై సోమవారం ఆయన అధికారులతో సమీక్షించారు. ఇటీవల కురిసిన వర్షాలతో 1,062 ప్రాంతాల్లో 1,370 కి.మీ పరిధిలో రోడ్లు దెబ్బ తినగా, కొన్ని చోట్ల కోతకు గురయ్యాయని మంత్రికి ఈఎన్‌సీ మోహన్‌నాయక్ వివరించారు. వాటి తాత్కాలిక మరమ్మతు పనులకు రూ.72 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.1,263 కోట్లు అవసరమ న్నారు. నిర్ణీత గడువులోగా టిమ్స్‌లను పూర్తి చేయాలని అధికా రులను మంత్రి కోమటిరెడ్డి ఆదేశించారు. కరీంనగర్, ములుగు, వరంగల్ కలెక్టరేట్ల నిర్మాణం పూర్తి చేయడంతోపాటు నారాయణ పేట, ఆదిలాబాద్ కలెక్టరేట్‌ల పనుల్లో వేగం పెంచి త్వరగా



ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఎన్నికల్ కోడ్ ముగిశాక పూర్తిస్థాయిలో సమీక్షిస్తానని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి హ్యామ్ రోడ్లపై ఒక స్పష్టమైన విధానాన్ని తెస్తామని అధికారులకు మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. ఈ సమీక్షలో చీఫ్ ఇంజినీర్లు రాజేశ్వరరెడ్డి, బీవీ రావు, లక్ష్మణ్, శ్రీనివాసరెడ్డి, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లను పుట్టనిద్దాం ఎదగనిద్దాం......!

## - ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉత్సాహంగా కొనసాగుతున్న బతుకమ్మ ఉత్సవాలు





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** ఆడపిల్లను పుట్టనిద్దాం చదివిద్దాం ఎదగనిద్దాం అన్న నినాదంతో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వ ర్యంలో భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ప్రధాన కూడళ్ల వద్ద అంగ రంగ వైభవంగా ఉత్సాహభరిత వాతావరణంలో బతుకమ్మ ఉ త్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని రాజుపేట అశోక్ నగర్ కొత్త కాలనీ జగదీష్ కాలనీ రామాలయ ప్రాంతంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకి ముఖ్య అతిథులుగా హాజరైన ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీత లక్ష్మి డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబులు మాట్లాడుతూ ప్రకృతి పండగ అయినా బతుకమ్మ ఉత్సవాలను ఆడబిడ్డలు తీరు ఒక పూలతో జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అణచివేతను ఎదిరిస్తూ ఆనాడు బతుకమ్మను పేర్చి ఆడి పాడి ఆడపిల్లల ఆవశ్యకతను ఆనాడే చాటి చెప్పారని వారు గుర్తు చేశారు. కాలం ఎంత మారినా టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా ప్రకృతి పండగ అయిన బతుకమ్మను వాడవాడనా రాజకీయాలకు అతీతంగా జరుపుకో వడం అభినందనీయమని అన్నారు. ఆడపిల్లలపై జరుగుతున్న అగత్యాలకు వ్యతిరేకంగా పెరుగుతున్న వివక్షతను నిర్మూలిం చేందుకు ఐద్వా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆడపిల్లను పుట్టనిద్దాం చదివిద్దాం ఎదగనిద్దాం అన్న నినాదంతో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. బతుకమ్మ ఉ త్సవ వేదికలలో ఆడపిల్లలకు ఉండే హక్కులను చట్టాలను తెలియ జేస్తున్నామని అన్నారు.

పట్టణ వ్యాప్తంగా 20 వార్డు కమిటీల ఆధ్వర్యంలో ఈ ఉ త్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నాగలక్ష్మి సుబ్బలక్ష్మి రాధా జీవనజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జర్నలిస్టులు దసరా సంబరాలు

## - పండగ విశిష్టతను చాటి చెప్పిన సాంస్కృతిక పసందు - పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాల్సిందే - విజయవాడ వేదికగా త్వరలో భారీ ర్యాలీ

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ప్రజలందరి పైన ఆదిపరాశక్తి దుర్గాదేవి ఆశీస్సులు ఉండాలని.. ప్రతి ఒక్కరు ఆ జగన్మాత కరుణ కటాక్షాలతో సుభిక్షంగా ఉండాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ సామాజిక ఉద్యమకారులు బొలిశెట్టి సత్యనారాయణ ఆకాంక్షించారు. ఆదివారం సింకా గ్రాండ్‌లో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జర్నలిస్టుల దసరా సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొలిశెట్టి మాట్లాడుతూ నిరంతరం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు ఆటవిడుపుగా దసరా సంబరాలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించాల్సిందేనన్నారు. ఇందుకోసం తనవంతు సహకారం అందిస్తానని, అవసరం అయితే వారితో కలిసి ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించడానికి అయినా తాను సిద్ధమేనన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగవరపు ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి నిబద్ధతతో కట్టుబడి గట్టిగా కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదని,





ఇలా అయితే సమీప భవిష్యత్తులో జర్నలిస్టుల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం పొంచి ఉందన్నారు. దేశంలోని పలు ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల సంక్షేమానికి మంచి ప్రాధాన్యత నిస్తూ జర్నలిస్ట్ వృత్తిని బాగా ప్రోత్సహిస్తున్నా రన్నారు. కానీ మన రాష్ట్రంలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కయిన అక్రెడిటేషన్ కార్డుల సాధనే జర్నలిస్టులకు తలకు మించిన భారంగా పరిణమించిన విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడటమంటే కత్తి మీద సామేనని తమకు తెలుసునని, అయినా జర్నలిస్టుల సంక్షేమం కోసం గట్టిగా కృషి చేస్తామని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు త్వరలోనే విజయవాడ వేదికగా అతిపెద్ద భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. దసరా సంబరాలకి అధ్యక్షత వహించిన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణలు మాట్లాడుతూ సమాజంలోని విభిన్న వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల వద్దకు వచ్చేసరికి మాత్రం మొండి చెయ్యి చూపుతున్నాయన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని,, 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చెయ్యాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు, కూటమి నాయకులకు, అధికారులకు ఇచ్చామని ఇంకా దశల వారీగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ప్రతి ఆట మాదిరిగానే దసరా పర్వదిన వేడుకలను ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు.

ఈ కార్యక్రమంలో నృత్య భారతి డాన్స్ స్కూల్ అసోసియేషన్ అధినేత్రి కనక మహాలక్ష్మి ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరింప చేశాయి.

వెంకటేశ్వర వైభోగం.. నవదుల మహత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులకను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు చీరలు, పిల్లలకు రకరకాల బహుమతులు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హైదర్ ఆలీ సింకా, ఏపీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు.. బ్రాడ్ కాస్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఈరోతి ఈశ్వర రావు మదన్, స్మాల్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, ఫెడరేషన్ డిప్యూటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ. సాంబ శివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, బండారు శివ ప్రసాద్, పక్కి వేణు, నారాయణరాజుతో పాటు అసోసియేషన్ సభ్యులంతా పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొత్స నియోజకవర్గంలోని నాయకులతో కలిసి డిజిటల్ బుక్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఈనెల 24వ తేదీన తాడేపల్లి పార్టీ కార్యాలయంలో డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారని అన్నారు. వైకాపా కార్యకర్తలకు అన్యాయం జరిగిన వారిపై అక్రమ అరెస్టులు జరిగిన వాటిని నమోదు చేయడం కోసమే డిజిటల్ బుక్ ప్రారంభించడం జరిగిందని బొత్స అన్నారు. కార్యకర్త తమకు అధికారుల నుంచి అయినా, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, నాయకుల నుంచైనా అన్యాయం జరిగితే డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలని, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అటువంటి వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బొత్స అన్నారు. క్యూఆర్ కోడ్ ఆధారంగా కార్యకర్తలు తమకు జరిగిన అన్యాయాన్ని డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవచ్చని బొత్స అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయాల్లో, నియోజకవర్గ స్థాయిలో, మండల స్థాయిలో డిజిటల్ బుక్ ఆవిష్కరణలపై కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని ఆయన అన్నారు. అక్టోబర్‌లో గ్రామస్థాయిలో 8 రకాలైన కమిటీలు వేస్తున్నామని తద్వారా కార్యకర్తలకు పెద్దపీట వేసి సముచిత





స్థానం కల్పించడం జరుగుతుందని బొత్స అన్నారు. పార్టీ అధినేత జగన్ ఆదేశానుసారం ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ క్యాడర్ సిద్ధంగా ఉండేందుకు డిసెంబర్ 15 లోపు కమిటీలు వేస్తున్నామని ఆయన అన్నారు. కమిటీలకు సంబంధించి ఐడి కార్డులను సంక్రాంతి లోపు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వడమే అధినేత జగన్ లక్ష్యమని బొత్స అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గడిచిన శాసనసభ వర్షాకాలం సమావేశాలలో అమలు జరపకుండానే అమలు జరిపామని చెప్పడం దారుణమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 16 నెలల కాలంలో కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పెన్షన్లు ఇచ్చే వాళ్ళమని బొత్స గుర్తు చేశారు.సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ అని హామీలు ఇచ్చిన ఈ ప్రభుత్వం రైతన్నకు అరకొరగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిందని, పంటలకు గిట్టుబాటు ధర లేక, సరైన సమయానికి ఎరువులు అందక రైతన్నలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. రైతన్నల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బొత్స అన్నారు. అధికారం కోసం అబద్ధపు హామీలను ఇచ్చి ఆ హామీలను నెరవేర్చని పరిస్థితి ప్రస్తుతం నెలకొందని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నిస్తే కేసులు పెట్టడం తప్ప కూటమి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దౌర్జన్యాలు పెరిగాయని, సాక్షాత్తు మండల చైర్మన్ పై కూటమి సభ్యులు ప్రవర్తించిన తీరు సరికాదని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతలతో కూడిన రోడ్లే దర్శనమిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే బొత్స అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 1,80,000 కోట్ల అప్పులు తెచ్చి ఏం చేశారో ప్రజలకు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. జగన్ హయాంలో డిబిటి పద్ధతి ద్వారా రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతాలలోకి జమ చేశామని బొత్స అన్నారు. జగన్ పాలనలో 17 మెడికల్ కళాశాలను నిర్మాణాలు చేపట్టి ఐదు పూర్తి చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం పి పి పి పేరుతో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని బొత్స అన్నారు. అదేవిధంగా చట్టసభలలో బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై చేసిన వ్యాఖ్యలు సరికాదని, ఇటువంటి వ్యాఖ్యలు చేసే ముందు బాలకృష్ణ గతాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని, అటువంటి వ్యాఖ్యలు చేసినందుకు బాలకృష్ణ పార్టీ అధినేత జగన్‌కు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే బొత్స డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, జడ్పిటిసి గార తవుడు, మండల నాయకులు మండల సురేష్, కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాధరావు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# మాజీ ఎంపి నందిగం సురేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన చేట్ల రామారావు



**అయినవిల్లి, (రాజధాని వార్తలు):** బాపట్ల మాజీ పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్‌ని ఉద్దండరాయుని పాలెంలో వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువాతో సన్మానించిన వైస్సార్సీపీ రాష్ట్ర బూత్ వింగ్ కమిటీ సెక్రటరీ చేట్ల రామారావు నందిగం సురేష్ చేట్ల రామారావుతో మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా శ్రమించాలని తెలిపారు. చేట్ల రామారావుతో పాటు ఉప సర్పంచ్ ఉండ్రాజవరపు దుర్గారావు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండేటి నాని, ఉప సర్పంచ్ ఆకుమర్తి దుర్గారావు సోషల్ మీడియా అధ్యక్షుడు ఆకుమర్తి రమేష్ సోషల్ మీడియా యాక్టివ్ పర్సన్ మంద దుర్గారావు పాల్గొన్నారు.

# బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా దొడ్డి వెంకట సత్యారావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు గాజువాక నియోజవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా దొడ్డి వెంకట సత్యారావులను నియమించడం జరిగింది. డి.వి.సత్యారావు గాజువాక నియోజకవర్గం 72వ వార్డు సీనియర్ నాయకులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చిన గాజువాక శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రామాలయాలకు శంకుస్థాపన చేసిన గంటా





**భీమిలి, (రాజధాని వార్తలు):** పద్మనాభం మండలంలో రూ. 1.80 కోట్లతో నిర్మించ తలపెట్టిన రెండు రామాలయాలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. రెడ్డిపల్లిలో రూ. 1.20 కోట్లతోనూ.. తునివలసలో రూ. 60 లక్షలతో ప్రతిపాదించిన రామాలయాలకు కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద దేవాదాయ శాఖ నిధులను సమకూర్చింది. రెడ్డిపల్లిలో ఆలయానికి రూ. 20 లక్షలు.. తునివలసలో ఆలయానికి రూ. 10 లక్షలు చొప్పున స్థానికంగా ఆర్థిక సహకారం అందించాల్సి ఉంటుంది. ఆలయాల ప్లాన్ లకు దేవాదాయ శాఖ స్థపతి ఆమోదం తెలియజేశారు. రెండు నిర్మాణాలకు టెండర్లు కూడా ఖరారు చేసిన నేపథ్యంలో నాణ్యతలో రాజీ పడకుండా.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేయాలని అధికారులను గంటా ఆదేశించారు. రెడ్డిపల్లి మెయిన్ రోడ్‌లోని డ్రైనేజీని పరిశీలించి..పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, కూటమి నాయకులు కసిరెడ్డి దామోదరరావు, చిక్కాల విజయ్ బాబు, కాళ్ల నగేష్ కుమార్, కంటుభుక్త వెంకటలక్ష్మి, కర్నీడి శ్రీరాములు, ఆవాల గంగరాజు, వాళ్ల నందిని, పావని, ఆర్.ఎస్.ఎ.ఎన్. మూర్తి, జి.పెద్ద ఎర్రి నాయుడు, ఈగల శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ విధానాలపై మంత్రి వర్గ ఉపసంఘం భేటీ

**మంగళగిరి, (రాజధాని వార్తలు):** విభిన్న ఎక్సైజ్ అంశాలపై సోమవారం మంగళగిరి ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఖనిజ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించారు. ఆహార, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఎంఎస్ ఎంఈ, ఎస్ఈఆర్‌పీ, ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సమావేశంలో బార్ ఏ ఆర్ ఈ టీ సమస్యపై చర్చ జరిగింది. మైక్రో బ్రూవరీ విధానం, డిజిటల్ పేమెంట్ల ప్రోత్సాహం, ప్రీమియం స్టోర్స్ ఏర్పాటు అంశాలు కూడా పరిశీలించారు. ప్రభుత్వం ఎక్సైజ్ రంగంలో పారదర్శకత, ఆధునికత, బాధ్యతాయుత వినియోగం కోసం ముందడుగు వేస్తోందని ఈ చర్చలు సూచించాయి. నియంత్రణతో పాటు వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త విధానాలు రూపొందించాలని మంత్రులు అభిప్రాయ




పడ్డారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (ఎక్సైజ్, మైన్స్, సాధారణ పరిపాలన శాఖ – పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామకూరి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ పాల్గొన్నారు. అధికారులు సంబంధిత నివేదికలు సమర్పించి, అమలు విధానాలపై మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో వివరించారు.

# సంపాదకీయం

## సమ్మిళిత సమతా సమాజ స్వాప్నికులు

'ఈ సమావేశానికి ఒక యువకుడు అధ్యక్షత వహిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది' అని సునీతాతాయి అన్నారు. పూణేలో సమాజ్‌వాది ఏక్‌జుతాత సమ్మేళన్‌లో ఒక సమావేశానికి అధ్యక్షత వహించేందుకు అవినాష్ పాటిల్‌ను ఆహ్వానిస్తూ ఆమె అన్న మాటలవి. 'నాకు ఇప్పుడు 55 సంవత్సరాలు. నేను ఎలా యువకుడిని అవుతాను?' అంటూ అవినాష్ విస్మయ పడ్డారు. 'సోషలిస్టులు ఎవరైనాసరే అరవై సంవత్సరాల వయసులోపు వారు యువకులే, అదే గాంధేయవాదులు అయితే 75 ఏళ్ల వరకు వారు యువకులే సుమా' అని నేను చమత్కరించాను. ఇదలా ఉంచితే భారతదేశంలో సోషలిస్టు ఉద్యమానికి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పూణేలో జరిగిన సమ్మేళన్‌లో దేశం నలుమూలల నుంచి వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు. నా చమత్కార పూరిత వ్యాఖ్య ఒక బాధాకరమైన సత్యాన్ని కప్పిపుచ్చింది. భారతీయ సోషలిస్టు ఉద్యమ వారసత్వం క్షీణించి పోతోంది. వర్తమాన భారతదేశంలో మనకు ఆ స్ఫూర్తి దాయక భావజాలం అవసరం అమితంగా ఉన్నది. హిందీ భాషా రాష్ట్రాలలో విద్వేష రాజకీయాలను సమర్థంగా సవాల్ చేసిన ఆ రాజకీయ భావజాల చైతన్యం తగ్గిపోయింది. నకిలీ జాతీయవాదాన్ని చీల్చి చెండాడేందుకు అవసరమైన మేధా అస్త్రాలు నేటి యువ ప్రతిఘటనకారులకు అందుబాటులో లేకుండా పోయాయి. పాతకాలంలో తమ స్ఫూర్తిదాయక పోరాటాలను జ్ఞాపకం చేసుకుంటూ కాలం అంచున ఉన్న సోషలిస్టులకే కాదు, జాతికే ఇదొక పెద్ద విషాదం. పూరించుకోలేని మహానష్టమది. మన జాతీయ జీవితంలో సోషలిస్టు ఉద్యమ చరిత్ర విస్మృతి అగాథాల్లోకి జారిపోయింది. భారతీయ సోషలిస్టుల గురించి ఎవరైనా ఒక యువకుడిని అడగండి. సమాధానం ఇవ్వలేక తెల్లమొహం వేస్తాడు. ఒక సోషలిస్టు, ఒక కమ్యూనిస్టు, అజ్ఞాత జీవితంలో ఉన్న ఒక మావోయిస్టు మధ్య ఉన్న తేడాలు ఏమిటో నేటి యువతలో ఎంత మందికి తెలుసు? నవయువ భారతీయుల దృష్టిలో వారందరూ 'వామపక్షీయులే'. గడిచిన కాలం, సాగి పోయిన చరిత్ర అవశేషాలు మాత్రమే సుమా! మీరు ములాయం సింగ్ యాదవ్ గురించి వినే ఉంటారు. ఆయనేమీ ఆదర్శ సోషలిస్టు రాజకీయవేత్త కాకపోయినా జనప్రియ సోషలిస్టు నేతలలో ఒకరు. పాతకాలం పాత్రికేయులు కాంగ్రెస్ పాలకులపై నిత్యం నిప్పులు చెరిగే జార్జి ఫెర్నాండెజ్, విడ్డూరంగా ప్రవర్తించే రాజ్ నారాయణ్‌ను గుర్తు చేసుకుంటారుగానీ కర్పూరీ ఠాకూర్, మధు లిమాయే, ఎస్ఎమ్ జోషీ, రబీ రే, మృణాల్ గోరే, కిషన్ పట్నాయక్‌ల గురించిన జ్ఞాపకాల ముద్ర వారి మనసుల నుంచి తొలగి పోయిందనే చెప్పాలి. సోషలిస్టు ఉద్యమ తొలి తరంలో బొంబాయి మేయర్‌గా విశేష పేరు ప్రఖ్యాతులు ఆర్జించిన యూసఫ్ మెహరాలీ, ఆధ్యాత్మిక సోషలిస్టు అచ్యుత్ పట్వర్ధన్‌లు బహుశా ఎవరి స్మృతిపథంలోనూ లేరేమో?! లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్‌ను సోషలిస్టు ఉద్యమ నాయకుడుగా కాకుండా గాంధేయ సర్వోదయ నాయకుడుగానే నేటి తరం వారు జ్ఞాపకం చేసుకుంటున్నారు. హస్తకళల పునరుద్ధరణకు విశేష కృషి చేసిన ఉదాత్తురాలిగా కమలాదేవి ఛటోపాధ్యాయను, సోషలిస్టు మేధావి, బౌద్ధ పండితుడుగా ఆచార్య నరేంద్ర దేవ్‌ను గుర్తు చేసుకుంటున్నారు. సువిఖ్యాత మరాఠీ సాహిత్యవేత్తగా సానే గురూజీ, సాంఘిక సంస్కర్తగా బలేశ్వర్ దయాళ్‌ను జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఓటీటీ సినిమా 'ఏ వతన్ మేరే వతన్' పుణ్యమా అంటూ సాహసోపేత స్వాతంత్ర్య యోధురాలుగా ఉషా మెహతా ఇప్పుడు అందరి స్మృతిపథంలో ఉన్నారు. గమనార్హమైన విషయమేమిటంటే వీరిలో ఏ ఒక్కరినీ సోషలిస్టు ఉద్యమ నేతగా జ్ఞాపకం చేసుకోవడం లేదు. రామ్ మనోహర్ లోహియాను ఒక సోషలిస్టుగా ప్రస్తావిస్తున్నారు. అయితే మండల్ పూర్వీకుడుగా మాత్రమే ఆ ప్రస్తావనలు ఉంటున్నాయి. మౌలిక సోషలిస్టు ఆలోచనా శీలిగా, నాయకుడుగా గుర్తు చేసుకోవడమనేది సకృత్తుగా జరుగుతోంది. విశిష్ట సోషలిస్టు ఉద్యమానికి మూలమైన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ 1934లో భారత జాతీయ కాంగ్రెస్‌లో అంతర్భాగంగా ఏర్పాటయింది. రాజకీయ స్వాతంత్ర్యాన్ని సామాజిక, ఆర్థిక సమానత్వ భావనలతో అనుసంధానించడం ద్వారా వలసపాలన వ్యతిరేకోద్యమాన్ని విప్లవీకరించేందుకు సోషలిస్టు పార్టీ కృషి చేసింది. జేపీతో సహా పలువురు నాయకులు తొలుత మార్క్సిస్టు సిద్ధాంత అనుయాయులే అయినప్పటికీ కమ్యూనిస్టుల వలే కాకుండా కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగంగా ఉంటూ జాతీయయోద్యమంలో పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో జయప్రకాశ్ నారాయణ్, లోహియా, ఉషా మెహతా లాంటివారు చరిత్రాత్మక పాత్ర వహించారు. స్వాతంత్ర్యానంతరం సోషలిస్టులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి స్వతంత్ర ప్రస్థానాన్ని ప్రారంభించారు. కమ్యూనిస్టు పార్టీ విధానాలను వ్యతిరేకిస్తూ వామపక్ష ప్రజాస్వామ్య పార్టీగా ప్రభవించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో చట్టసభలకు చెప్పుకోదగిన సంఖ్యలో ఎన్నికైన సోషలిస్టులు హిందీ భాషా రాష్ట్రాలలో వెనుకబడిన కులాలవారిని, పేద ప్రజలను సంఘటిత పరిచారు. భారత గణతంత్ర రాజ్య తొలినాళ్లలో భారత ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠ పరిచేందుకు కమ్యూనిస్టులతో పాటు సోషలిస్టులు అవిస్మరణీయమైన కృషి చేశారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితి కాలంలో పలువురు సోషలిస్టులు నిర్వహించిన పాత్ర భారత సోషలిస్టు ఉద్యమ చరిత్రలో మరొక ప్రతిష్ఠాత్మక అధ్యాయం. చాలా మంది ఆ 19 నెలలూ జైలు జీవితం గడిపారు. విద్యార్థి నాయకుడుగా పేరు పొంది, ఆ తరువాత ప్రొఫెసర్ అయిన రాజ్‌కుమార్ జైన్, సామాజిక క్రియాశీలి విజయ్ ప్రతాప్, ట్రేడ్ యూనియన్ నాయకుడు దలీప్ సింగ్ మొదలైన వారెందెరినో ఈ సందర్భంలో తప్పక ప్రస్తావించుకోవాలి.

## వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా ఉన్న శ్యామ్ కుటుంబానికి ఆసరా





**భద్రాచలం, (రాజధాని వార్తలు):** శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రామాలయంలో ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్నటువంటి శ్యామ్ అనే వ్యక్తి యొక్క కుటుంబానికి ఆసరాగా వసుధ ఫౌండేషన్ పది వేల రూపాయల చెక్కు అందజేత రామాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగంలో పనిచేస్తున్నటువంటి శ్యామ్ అనే వ్యక్తి యొక్క సతీమణి నవ్య శ్రీ పాల్వంచ వెళ్తున్న సమయంలో యాక్సిడెంట్ కాగా వసుధ ఫౌండేషన్ భద్రాచలం కన్వీనర్ శ్రీనివాసరాజు ద్వారా విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ఆ కుటుంబానికి ఆసరాగా పదివేల రూపాయలను ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ పదివేల రూపాయల చెక్కును భద్రాచలం రామాలయ్య ఈవో దామోదర్ చేతుల మీదుగా శ్యామ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వసుధ ఫౌండేషన్ కన్వీనర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు. దీనిలో భాగంగా రామాలయం ఈవో దామోదర్ మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు చేస్తున్న సేవలను అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను సైకో అని అనడం చాలా దారుణం



**అమలాపురం, (రాజధాని వార్తలు):** హిందూపూర్ శాసనసభ్యుడు బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను సైకో అని అనడం చాలా దారుణమని, నిండు చట్టసభల్లో హుందాగా ఉండవలసిన శాసనసభ్యుడే ఈ విధముగా మాట్లాడటం చాలా బాధాకరం కూడా. ఒక జగనే కాకుండా చిత్ర పరిశ్రమంలో పెద్దగా భావించే చిరంజీవిని కూడా హాస్యాస్పదంగా మాట్లాడడం చాలా దారుణమని అన్నారు. వాస్తవంలోకి వెళ్తే ఆనాడు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కాలు పట్టుకుని, నాడు బాలకృష్ణ ఇంట్లో జరిగిన కాలుపులు సంఘటన నుంచి బయటపడటం కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ నుంచి తాను ఒక మానసిక రోగిగా సర్టిఫికెట్ తెచ్చుకున్న విషయాన్ని ఒకసారి బాలకృష్ణ గమనించాలని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఒకసారి తన వియ్యంకుడు అయిన బాలకృష్ణకు సదరన్ సర్టిఫికెట్ మళ్ళీ రెన్యువల్ చేయవలసిందిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మిండగుదిటి శిరీష్ భావం వ్యక్తం చేస్తూ అంతేకాకుండా బాలకృష్ణ సహచర శాసనసభ్యుడు ఆయన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికలకు ముందు చిరంజీవిని, జగన్మోహన్ రెడ్డి ఇంటికి పిలిచి అవమాన పరిచారని చెప్పిన ఈయన నేడు ఉపముఖ్యమంత్రి సోదరుడైన చిరంజీవిని నిండు చట్టసభల్లో అవమానిస్తే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏమీ మాట్లాడకపో వడం సినీ పరిశ్రమ, రాజకీయ వర్గాల్లో చిరంజీవి అభిమానులకి అనుమానాలు లేవనెత్తుతున్నాయని అన్నారు. తక్షణమే హిందూ పూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు శిరీష్ అన్నారు.

## దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అన్న సమారాధనలో పాల్గొన్న సిరమ్మ





**తగరపువలస, (రాజధాని వార్తలు):** స్థానిక జీ.వి.ఎం.సీ. 2వ వార్డులో సత్యనారాయణ పేట, కొండ శివ గణేష్ యూత్ ఆధ్వర్యం లో దుర్గాశరన్నావరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సీ.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె సోల్జర్స్ అధ్యక్షురాలు (సిరమ్మ) ముఖ్యఅతిథిగా ఇచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఉత్సవ కమిటీ సభ్యులు సిరమ్మకు సాదర స్వాగతం పలికి, దుస్సాలువాతో సత్కరించి ఆమెకు దుర్గాదేవి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం అక్కడకు వచ్చిన భక్తులకు సిరమ్మ చేతుల మీదగా అన్నప్రసాదం పంపిణీ చేశారు.


ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జీరు వెంకట రెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి బింగి హరికిరణ్ రెడ్డి, నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్, వార్డ్ నాయ కులు తెడ్లాపు అప్పలరాజు, ఉడుకుల శ్రీరామమూర్తి, నమ్మి భాష, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, దుర్గాదేవి భక్తులు, ప్రజలు మరియు మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక హక్కులపై అందరూ అవగాహన కలిగి ఉండాలి : తాసిల్దార్ హరికృష్ణ



**పెళ్లకూరు, (రాజధాని వార్తలు):** ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గురించి అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ సిహెచ్ హరికృష్ణ సూచించారు. సోమవారం పెళ్లకూరు మండల పరిధిలోని తాల్వాయిపాడు గిరిజన కాలనీలో " సివిల్ రైట్స్ డే"కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధికారి ప్రమీల రాణి, అన్ని శాఖల అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించడానికి భారత రాజ్యాంగంలో హక్కులను కల్పించడం జరిగిందని వెల్లడించారు. ఎవరైనా హక్కులకు భంగం కలిగిస్తూ, సమస్యలను సృష్టిస్తూ, హక్కులు హరించాలని చూస్తే అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి నిరక్షరాశులు హక్కులు అంటే ఏమిటి? ఎందుకు ఏర్పాటు చేశారు! వాటి వలన కలిగే ఉపయోగాలు గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వో కళ్యాణి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లను ఏరి పారేయండి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జనార్ధన్ రెడ్డి కాలలో ఓట్ చోరీపై సంతకాలు సేకరణ కార్యక్రమం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. నారపరెడ్డి సోమవారం మాట్లాడుతూ ఓట్ల అవకతవ కలపై గత నాలుగు నెలలుగా రాహుల్ గాంధీ మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం ఈ విషయంపై స్పందించడం లేదని, రాజ్యాం గబద్ధ సంస్థ అయిన ఎలక్షన్ కమిషన్ను మోడీ తన గుప్పెట్లో పెట్టుకొని ఆడిస్తున్నారని దుయ్యబట్టారు. 54వ వార్డ్ ఇన్చార్జి డాక్టర్ నరసాపురం ప్రసాద్ సమక్షంలో జనార్దన్ రెడ్డి కాలనీలో ఉన్న ఇంటింటికి వెళ్లి దొంగ ఓట్లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచుతూ, సంతకాల సేకరణ చేపట్టారు. ప్రతి కుటుంబంలో ఒక్కొక్కరికి రెండు, మూడేసి ఓట్లు వివిధ ప్రాంతాలలో ఉన్నాయని, కొంతమంది ఓట్లు పక్షపాతంగా ఎత్తివేసారని, ప్రజలందరూ ఓటింగ్ వ్యవస్థపై తీవ్ర అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారని ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యబ ద్ధంగా తన విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్, సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సుధీర్, కాంగ్రెస్ యువ నాయకుడు అష్రఫ్, మీరా మొహిద్దిన్, గౌస్ మొహిద్దిన్, రసూల్, నరసింహ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ విజన్ ఉన్న నాయకుడు

**- బిజెపి రాష్ట్ర నాయకురాలు కందికట్ల రాజేశ్వరి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప విజన్ ఉన్ననాయకుడు ఆయన జన్మదినం పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా 15 రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగా బాలాజీ నగర్‌లో మండలాధ్యక్షుడు కిరణ్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకం అని అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంది కట్ల రాజేశ్వరి ఆదివారం జరిగిన రక్త దాన శిభిరములో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మీడియా తో మాట్లాడుతూ స్థానిక యువకులు కిరణ్ ఆధ్వర్యంలో ముందుకు వచ్చి రక్త దానం చేయడంతో పాటు సేవ కార్యక్రమాలు చేయడం మోడీని ఆదర్శంగా తీసుకోవడమేనని యువతను అభినందించారు.

**మోడీ జన్మదినం సందర్బంగా పక్షం రోజులు సేవా కార్యక్రమాలు: జిల్లా అధ్యక్షుడు వంశీ ధర్ రెడ్డి**

ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్బంగా బీజేపీ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పదిహేను రోజులు సేవా కార్యక్రమాలు చేస్తునట్టు బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి పేర్కొన్నారు ఇప్పటికే అనేక చోట్ల రక్తదాన శిభిరాలు జరిగాయాని నేడు కిరణ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లో జరుగుతుందనీ అక్టోబర్ రెండవ తేదిన స్వదేశీ వస్తువులు వాడండి అనే కార్యక్రమం చేస్తున్నట్టు తెలిపారు స్వదేశి వస్తువులు స్టాల్‌ను ఏర్పాటు చేస్తునట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలోజీవిత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలోని సీతారామపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993లో పదవ తరగతి వరకు చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులు ఆదివారం సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం సమావేశం నిర్వహించారు. వీరంతా పదవ తరగతి ముగిసిన తరువాత వేరు వేరు ప్రాంతాల్లో వేరే వేరే పనులలో స్థిరపడ్డారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశంలో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, మంచి చెడులను ముచ్చటించుకుని సరదాగా గడిపారు చాలా రోజుల తర్వాత పాత మిత్రులందరికీ ఒకచోట కలిసినందుకు వాళ్ళ ఆనందానికి అవధులు లేకుండా ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా సీతారామపురం మనకు చెందినటువంటి సోమన బోయిన రాజశేఖర్ అనే వ్యక్తి రాజకీయ రంగంలో అంచలంచలుగా ఎదిగి తెలుగు దేశం పార్టీ తరపున మారం రెడ్డి పల్లి సొసైటీకి చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి శాలువాలు, బొకేలు, జ్ఞాపికలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. రాజశేఖర్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని స్నేహితులందరూ కోరారు. ఈ కార్యక్రమంలో పిడతల ఓబులేసు, కరుణాకర్ రెడ్డి, చెన్నయ్య, పిడతల తిరుపతయ్య, కారం శెట్టి ఉమామహేశ్వరరావు, పాలగిరి అల్లూరు రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిరుపై కామెంట్స్.. బాలయ్యపై పూనమ్ కౌర్ ట్వీట్ వైరల్



నటి పూనమ్ కౌర్ గురించి అందరికీ తెలిసిందే. ఒకప్పుడు వరుస తెలుగు చిత్రాలతో బిజీగా ఉన్న అమ్మడు.. తన నటనతో అందరినీ అలరించింది. మాయాజాలం సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన పూనమ్.. ఆ తర్వాత ఒక విచిత్రం, శౌర్యం, వినాయకుడు, నాగవల్లి, గగనం వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. సౌత్ లోని మిగతా భాషల్లో నటించి పూనమ్.. కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉంటుంది. కానీ సోషల్ మీడియాలో ట్వీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. ఆమె ఏ ట్వీట్ చేసినా, పోస్ట్ పెట్టినా క్షణాల్లో వైరల్ అవ్వడం ఖాయం. తాజాగా స్టార్ హీరో నందమూరి బాలకృష్ణపై పూనమ్ ట్వీట్ చేసింది. ప్రస్తుతం నెట్టింట ఫుల్ వైరల్ అవుతూ.. కొత్త చర్చలకు కూడా దారి తీసింది. “బాలయ్య చిన్న పిల్లాడిలా ఎనర్జీతో ఉంటారని నేను ఎప్పుడూ చెబుతా. దేవుడు కొందరు వ్యక్తులను ప్రత్యేక ఉద్దేశంతో సృష్టిస్తారు. అది సరైన సమయం వచ్చినప్పుడు వెలుగులోకి వస్తుంది” అంటూ గతంలో బాలకృష్ణ కోసం చేసిన పోస్ట్ ను ఇప్పుడు రీ పోస్ట్ చేసింది. అందులో ఓ వీడియో కూడా ఉంది. గతంలో ఓ వేడుకలో సమరసింహారెడ్డి సినిమాలోని నందమూరి నాయకా.. అందమైన కానుకా.. ముందరుంది చూసుకోరా.. సాంగ్ కు పూనమ్ కౌర్ డ్యాన్స్ చేసింది. ఆ సమయంలో బాలయ్య కేరింతలు కొడతారు. ఆ వీడియోను గత ఏడాది సెప్టెంబర్ 1వ తేదీన ట్వీట్ చేసింది పూనమ్ కౌర్. ఆ సమయంలో బాలయ్యపై పొగడ్తల వర్షం కురిపించింది. బాలయ్య మహా వృక్షం లాంటి వారని, అది అందరికీ నీడనిస్తుంటుందని చెప్పిన పూనమ్.. ఆదిత్య 369 నుంచి భగవంత్ కేసరి వరకు ఆయన చిన్న పిల్లాడిలా ఎనర్జీతో కనిపిస్తారని తెలిపారు. అది ఆయనకు భగవంతుడు, తండ్రి ఎన్టీఆర్ ఇచ్చిన ఆశీర్వాదమేమని పేర్కొంది. దీంతో పూనమ్ కౌర్ ట్వీట్ పై నెటిజన్లు, సినీ ప్రియులు రెస్పాండ్ అవుతున్నారు. అయితే ఇటీవల ఏపీ అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఎలాంటి చర్చకు దారితీశాయో తెలిసిందే. దీంతో చిరంజీవి కాస్త ఘాటుగానే స్పందించారు. ఇటీవల బాలయ్య కామెంట్స్ ను రికార్డుల నుంచి కూడా తొలగించారు. కానీ ఆ అంశం సినీ వర్గాల్లో ఇప్పటికే చర్చనీయాంశంగానే ఉంది. ఇదే సమయంలో పూనమ్ పోస్ట్ పెట్టడం గమనార్హం.

# పుష్ప రాజ్‌ని కాపీ కొడుతున్న సుధీర్..?




సుడిగాలి సుధీర్ పరిచయం అవసరం లేని వ్యక్తి. జబర్దస్తతో పాపులర్ అయిన అతను ఆ నెక్ట్స్ సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ వచ్చాడు. ఆ తర్వాత హీరో అవ్వాలనుకున్న తన కలని నిజం చేసుకున్నాడు. సాఫ్ట్ వేర్ సుధీర్, వాంటెడ్ పండుగాడు, గాలోడు, కాలింగ్ సహస్ర సినిమాలు చేశాడు సుధీర్. ఐతే వీటిలో గాలోడు సినిమా జస్ట్ ఓకే అనిపించుకుంది కానీ మిగతా సినిమాలేవి పెద్దగా ఇంప్రెస్ చేయలేదు. ఐతే ఈమధ్య సుధీర్ కాస్త గ్యాప్ తీసుకుని ఈసారి ఒక భారీ సినిమాతో వస్తున్నాడు. సుధీర్ ఐదవ సినిమాగా ఒక క్రేజీ ప్రాజెక్ట్ రాబోతుంది. ఈ సినిమాను ప్రముఖ సినీ పి.ఆర్.ఓ శివ చెర్రి నిర్మిస్తున్నాడు. ఐతే సుధీర్ ఈసారి పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తున్నాడు. ఈ సినిమా మోషన్ పోస్టర్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. అందులో గంగమ్మ తల్లి పాదాన్ని చూపించారు. హైలెస్సో టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాలో సుధీర్ గంగమ్మ తల్లి గెటప్‌లో కనిపించే ఛాన్సులు ఉన్నాయని అర్థమవుతుంది. ఐతే లాస్ట్ ఇయర్ పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్ అలానే గంగమ్మ తల్లి జాతర ఎపిసోడ్‌లో గంగమ్మ తల్లి గెటప్‌లో కనిపించాడు. ఆ సీన్ సినిమాకే ఎంతో హైలెట్‌గా నిలిచింది. ఇప్పుడు హైలెస్సో సినిమాలో కూడా సుధీర్ అమ్మ వారి వేషం వేస్తాడని తెలుస్తుంది. ఐతే అల్లు అర్జున్‌ని కాపీ కొడుతున్నాడా లేదా సుధీర్ వెరైటీగా ఏదైనా ట్రై చేస్తున్నాడా అంటూ సోషల్ మీడియాలో డిస్కషన్ జరుగుతుంది. సుధీర్ ఈ సినిమాను పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. మైథాలజీ, డివోషనల్ టచ్.. హైలెస్సో సినిమా మోషన్ పోస్టర్‌తోనే ఒక వైబ్ ఇచ్చారు.


సుధీర్‌కి ఈ సినిమా ఒక మంచి కంబ్యాక్ ఇస్తే మాత్రం క్రేజీగా ఉంటుందని చెప్పొచ్చు. ఈమధ్య సినిమాల్లో మైథాలజీ, డివోషనల్ టచ్ ఎక్కువ అవుతుంది. ఈ క్రమంలో సుధీర్ కూడా ట్రెండ్‌ని ఫాలో అవుతూ తన సత్తా చాటాలని చూస్తున్నాడు. సుధీర్ హైలెస్సో అనౌన్స్‌మెంట్ వచ్చింది కానీ డైరెక్టర్ ఎవరన్నది మాత్రం రివీల్ చేయలేదు. పోస్టర్ వచ్చినప్పటి నుంచి సుధీర్ హైలెస్సో సినిమాపై సోషల్ మీడియాలో చర్చలు నడుస్తుంది. హైలెస్సో మోషన్ పోస్టర్ చూస్తే మాత్రం అల్లు అర్జున్ పుష్పరాజ్‌ని తలపించేలా ఉంది. మరి కాపీ అనే డౌట్ రాకుండా మేకర్స్ సుధీర్ సినిమాను ఎలా డిజైన్ చేస్తారన్నది చూడాలి.

# ఇడ్లీ కొట్టు.. ధనుష్ మళ్లీ గెలిచేలా..!




కోలీవుడ్ స్టార్ ధనుష్ నటిస్తూ డైరెక్ట్ చేసిన సినిమా ఇడ్లీ కొట్టు ఈ సినిమాను డాన్ పిక్చర్స్ బ్యానర్‌లో నిర్మించారు. సినిమా డైరెక్షన్ లోనే కాదు నిర్మాణంలో కూడా భాగస్వామ్యం అయ్యాడు ధనుష్. ఎలాంటి కథలో అయినా.. ఎలాంటి పాత్రలో అయినా పర్ఫెక్ట్‌గా సూటయ్యే యాక్టర్ ధనుష్. అందుకే ఏ పాత్రలో అయినా అతను సరిపోతాడనిపిస్తుంది. ఐతే యాక్టర్‌గా డైరెక్టర్స్ రాసిన కథల్లో నటించడమే కాదు అప్పుడప్పుడు తను రాసిన కథలతో కూడా అలరిస్తాడు ధనుష్. ఈ క్రమంలో అతను రాయన్‌తో మెప్పించాడు. అంతకు ముందు పా పాండి సినిమా చేశాడు. రాయన్‌లో తనే లీడ్ రోల్ చేసి సక్సెస్ అందుకున్నాడు. ఇక ఇప్పుడు ఇడ్లీ కొడై సినిమా చేశాడు. ఈ సినిమాను ఇడ్లీ కొట్టు అనే టైటిల్‌తో తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఇడ్లీ కొట్టు తెలుగు రైట్స్‌ని రామారావు చింతపల్లి దక్కించుకున్నారు. అక్టోబర్ 1న గ్రాండ్‌గా ఇడ్లీ కొట్టు తెలుగు రెండు రాష్ట్రాల్లో రిలీజ్ అవుతుంది. ఇడ్లీ కొట్టు సినిమా ఆల్రెడీ ట్రైలర్‌లో కథ ఏంటన్నది చెప్పేశారు. ధనుష్ మరోసారి ఒక మంచి ఎమోషనల్ రైడ్‌తో వస్తున్నాడు. ఇలాంటి కథలు ధనుష్ దగ్గరకే ఎలా వస్తాయన్న ఆలోచన రాక మానదు. ఐతే ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు చూసి సినిమా కచ్చితంగా ప్రేక్షకులను మెప్పిస్తుందని భావిస్తున్నారు. ఇడ్లీ కొట్టు తెలుగులో కూడా మంచి రిలీజ్ అవుతుంది. ఐతే ఈ సినిమాకు ఇంకాస్త పమోషన్స్ చేసి ఉంటే బాగుండేదన్న టాక్ ఉంది. అక్టోబర్ 2న కాంతారా చాప్టర్ 1 వస్తుంది. ఆ సినిమాతో పాటు ధనుష్ ఇడ్లీ కొట్టు పోటీ పడుతుంది. ఐతే కాంతారా చాప్టర్ 1 ఒక వెరైటీ సినిమా.. ఇడ్లీ కొట్టు మాత్రం ప్యూర్ రియలిస్టిక్ ఎమోషనల్ మూవీ. మరి ధనుష్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. ఈ సినిమాకు జివి ప్రకాష్ మ్యూజిక్ మరో స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఇడ్లీ కొట్టు సినిమాను ధనుష్ చాలా లిమిటెడ్ బడ్జెట్‌లోనే పూర్తి చేశారని తెలుస్తుంది. సినిమా కథ కూడా చాలా సింపుల్‌గా ఉండబోతుంది. కానీ ఎమోషన్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్‌లో వర్క్ అవుట్ అయ్యేలా ఉంటాయని అంటున్నారు. ఈ ఇయర్ ఆల్రెడీ కుబేరతో సక్సెస్ అందుకున్నాడు ధనుష్. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వచ్చిన ఆ సినిమాలో కింగ్ నాగార్జున కూడా నటించిన విషయం తెలిసిందే.


# పుత్తడిబొమ్మలా అందంగా ముస్తాబైన ఆషురెడ్డి.. ఫోటోలు వైరల్!



గ్లామర్ వలకబోయడంలోనే కాదు సాంప్రదాయంగా కనిపించి అభిమానులను ఆకట్టుకోవడంలో కూడా ముందుంటుంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ఆషురెడ్డి. తన అందంతో.. వాక్చాతుర్యంతో అందరినీ అబ్బురపరిచే ఈ ముద్దుగుమ్మ.. అప్పుడప్పుడు సాంప్రదాయంగా కనిపించి అందరినీ అలరిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా బతుకమ్మ సెలబ్రేషన్స్ ఒకవైపు..దేవీ నవరాత్రులు మరొకవైపు ఘనంగా జరుగుతుండగా.. ఈ సందర్భంగా పుత్తడి బొమ్మలా సాంప్రదాయంగా రెడీ అయ్యి అందరి చూపును తన వైపు తిప్పుకుంది. పట్టు పరికిణిలో కనిపించి అందుకు తగ్గట్టుగా జువెలరీ ధరించిన ఈమె చాలా సాంప్రదాయంగా కనిపిస్తోంది. ఆషురెడ్డిని తొలిసారి ఇలా చూస్తున్నాం అంటూ ఆమె అభిమానులు సైతం ఆమె అందానికి మంత్రముగ్ధులవుతున్నారు. ఆషురెడ్డి ఒక షోలో భాగంగా సెలబ్రేషన్స్ చేసుకుంటూ ఈ ఫోటోలను షేర్ చేసింది.. అందులో స్రవంతి చొక్కారపు కూడా చాలా అందంగా కనిపిస్తోందని చెప్పవచ్చు.. ముఖ్యంగా ఈ ఇద్దరు సాంప్రదాయంగా కనిపించి అభిమానులను తమ అందంతో కట్టిపడేస్తున్నారు. ఆషురెడ్డి కెరియర్ విషయానికే వస్తే.. ఎక్కడో అమెరికాలో సాఫ్ట్వేర్ గా ఉద్యోగం చేసుకుంటూ కెరియర్ ను కొనసాగిస్తున్న ఈమె పవన్ కళ్యాణ్ కి డై హార్డ్ ఫ్యాన్ అన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆయన కోసమే తాను ఉద్యోగం వదిలేసి వచ్చానని ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పింది కూడా.. అలా ఉద్యోగం మానేసి ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. ఇక్కడే పలు ఆల్బమ్ సాంగ్స్ చేస్తూ మరింత పాపులారిటీ అందుకుంది. ముఖ్యంగా తన అందంతో జూనియర్ సమంత అనే బిరుదును కూడా దక్కించుకుంది ఆషురెడ్డి. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ అటు వెకేషన్స్ కూడా ఎంజాయ్ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సుధీర్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఫ్యామిలీ స్టార్స్ అనే షోలో సుధీర్ తో పాటు హోస్ట్‌గా వ్యవహరిస్తూ కెరియర్ ను కొనసాగిస్తోంది. అంతేకాదు గతంలో బిగ్ బాస్ హౌస్‌లోకి కూడా అడుగు పెట్టిన ఈమె.. అక్కడ కూడా తన పెర్ఫార్మెన్స్‌తో అందరినీ అబ్బురపరిచింది. ఇదిలా ఉండగా.. ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తో ఈమె ప్రేమలో ఉందని.. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అంటూ వార్తలు వైరల్ అవ్వగా.. అందులో నిజం లేదని కొట్టిపారేసింది. ఇకపోతే ఈమె రామ్ గోపాల్ వర్మ ఇంటర్వ్యూలతో భారీ పాపులారిటీ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆయనతో ఇంటర్వ్యూలో చాలా బోల్డుగా కనిపించడమే కాకుండా మాట తీరుతో కూడా అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత వర్మ ఈమె కాలి వేలును నోట్లో పెట్టుకోవడం కూడా అప్పట్లో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఎంతైతే పాపులారిటీ అందుకుందో అంతే విమర్శలు కూడా ఎదుర్కొంది ఆషురెడ్డి. ఇప్పుడు సినిమాలలో కూడా కనిపించిన ఈమె కెరీర్లో మంచి హోదాలో కొనసాగాలని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# భద్రాచలంలో మారని అదనపు క్షయ నివారణ కేంద్రం

## - ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పనితీరు






**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం ప్రభుత్వ గవర్నమెంటు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి, నాలుగు గంటల వరకు ఉండాల్సిన వైద్యులు మరియు సిబ్బంది, రెండు గంటలకే వెళ్ళిపోతున్న వైనం...సుదూర ప్రాంతాల నుంచి, పరీక్షలు చేపించుకోవడానికి వచ్చిన నిరుపేద రోగులు, వీళ్ళ పనితీరు వల్ల ఇబ్బంది పడుతున్న పరిస్థితి? పట్టించుకోని సంబంధిత అధికారులు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా, భద్రాచలం క్షయ నివారణ కేంద్రంలో, ల్యాబ్ మరియు, ఎక్రే విభాగానికి అటెండర్లు వీరికి స్థానచలనం ఉండదు.కూతవేటు దూరం ఐటీడీఏలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉన్న కనీసం పట్టించుకునే వారే లేరు. తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న క్షయ క్షయ వ్యాధి రోగులు...ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రాచలం అదనపు క్షయ నివారణ కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్యులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత పేషెంట్లు, ప్రజలు కోరుకుంటున్నారు.

# న్యాయవాదుల సంక్షేమ నిధిని పెంచడం పట్ల హర్షం

**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ నిధిని పెంచడం పట్ల సీనియర్ న్యాయవాది భాగం గోపాలరావు హర్షం వ్యక్తం చేశారు అనంతరం మాట్లాడుతూ న్యాయవాదులు మరణానంతరం వారు కుటుంబ సభ్యులకు అందించే ఆర్థిక సహాయం గతంలో ఆరు లక్షలు రూపాయలు ఉండేది దాన్ని తొమ్మిది లక్షల రూపాయలు పెంచడం పట్ల బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకనాథ్ రెడ్డి మరియు కౌన్సిల్ మెంబర్లకు కృతజ్ఞతలు తెలిపారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ నాలుగు లక్షల రూపాయలుగా ఉందని దాన్ని మరి కొంచెం పెంచితే గ్రామీణ ప్రాంత కోర్టులలో ప్రాక్టీస్ చేసే న్యాయవాదులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు అలాగే వైద్య సహాయం రూ.1,50,000 నుండి .2.50.000 వేల రూపాయలు పెంచడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు



# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు : పర్యవేక్షకురాలు టి.జానకి





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని వేమలి గ్రామంలో స్వస్త్ నారి ససక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎం. కొత్తవలస సచివాలయం పరిధిలో గల ఎం.కొత్తవలస, వేమలి, రంగుపురం గ్రామాలలో మహిళలు, గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు జరిపారు.

పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పోషకాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఆకుకూరలు, పండ్లు, కూరగాయలతో స్టాల్‌ను ప్రదర్శనగా ఏర్పాటుచేసి ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు టి.జానకి పోషకాహారం వలన కలిగే లాభాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కోరాడ సావిత్రి, గ్రామ పెద్దలు బైరెడ్డి శ్రీనివాసరావు, కోరాడ మోహనరావు, జానకిరామ్, ఎం. కొత్తవలస అంగన్వాడి కార్యకర్త పి.రాజేశ్వరి, వేమలి అంగన్వాడి కార్యకర్త బి.వరలక్ష్మి, రంగుపురం అంగన్వాడి కార్యకర్త జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు



**ఎటపాక, (రాజధాని వార్తలు):**ఎటపాక మండలంలోని రాజుపేటలో గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్ ఆర్సిపి పార్టీ కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులు వలన కార్యకర్తలు పడుతున్న బాధలను ఇబ్బందులను చూసి వైయస్ఆర్ సీపీ కార్యకర్తల కోసం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ యాప్‌ను రూపొందించడం జరిగింది. ఈరోజు ఎటుపాక మండలం రాజుపేటలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ముందు మండల అధ్యక్షులు ఆకుల వెంకటరామారావు ఆధ్వర్యంలో ఈ యాప్ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, (బుజ్జి), జడ్పిటిసి సుస్మిత, ఎంపీపీ కాకా కామేశ్వరి, దామెర్ల రేవతి (నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు) అన్నెం జయచంద్ర రెడ్డి, అవులూరి సత్యనారాయణ, శీలం నాగేశ్వరరావు, దాసరి నరేష్, కురినాల విజయ్, ఆకుల దయాకర్, దారా రమేష్ మోతుకూరి ప్రసాద్, గజ్జల శ్రీనివాస్ బత్తుల మహేష్, చల్లా మణి కొప్పుల వెంకటేశ్వరరావు, ఎర్రగొల్ల నరసింహారావు, చిచ్చడి రామారావు, ముక్కా శీను, కాటిబోయిన నాగరాజు, బర్ల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై మంత్రి కొండపల్లి అధికారులు

**దత్తిరాజేరు/(విజయనగరం), (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సోమవారం రాత్రి దత్తి గ్రామంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన దాదాపు రోజంతా గ్రామంలోనే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి పర్యటనల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, జెసి సేధు మాధవన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పి.జి.ఆర్.ఎస్ కు 134 వినతులు






**విజయనగరం, (రాజధాని వార్తలు):** కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి మొత్తం 134 వినతులు అందాయి. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్రావు, మురళి, నూకరాజు ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. వాటిని పరిశీలించి, పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపించారు. లబ్దిదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత సమయంలో వినతులకు పరిష్కారం చూపాలని డిఆర్ఓ ఆదేశించారు.

వచ్చిన వినతుల్లో ఎప్పటిలాగే ఈ వారం కూడా రెవెన్యూ శాఖకు సంబంధించి 63 వినతులు రాగా, ఇతర శాఖలకు సంబంధించి మిగిలినవి అందాయి.

# మహిళలు మరింత ఉన్నత స్థితికి చేరాలి : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## - అఖిల భారత డ్వాక్రా బజార్ ప్రారంభం





**విజయనగరం, (రాజధాని వార్తలు):**మహిళలు మరింత ఉన్నత స్థితికి చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అఖిలభారత డ్వాక్రా బజార్ (సరస్ ఎగ్జిబిషన్)ను, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డితో కలిసి స్థానిక మాన్సాస్ గ్రౌండ్లో సోమవారం సాయంత్రం మంత్రి శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ఆసక్తిగా తిలకించారు. వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్త్రీనిధి ద్వారా 16,034 మంది మహిళా సంఘ సభ్యులకు రూ.145,94,00,000 విలువైన చెక్కును ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, మహిళల ఆర్థిక ప్రగతికి పునాది వేసింది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని పేర్కొన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇప్పుడు సిఎం కృషి చేస్తున్నారని చెప్పారు. జీవనోపాదులు పెంచడం ద్వారా వారిని ఆర్థికంగా వృద్దిలోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. మహిళా సంఘాలు తాము తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు దోహదపడతాయని అన్నారు. సుమారు 244 స్టాల్స్‌ను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా సంఘాలు తాము తయారు చేసిన ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శిస్తున్నాయని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం, నాబార్డ్, వివిధ రకాల బ్యాంకులు సహకారం అందిస్తున్నాయని చెప్పారు. చదువుకున్న మహిళలకు కూడా ఏదో విధంగా ఉపాధి కల్పించేందుకు లేదా వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పూసపాటి ఆదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎం.పీ కలిశెట్టి అప్పలనాయుడు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, డిఆర్‌డిఏ పి.డి శ్రీనివాసరావు, ఏపిడి సావిత్రి, నాబార్డు డిడిఎం నాగార్జున, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, డిఆర్‌డిఏ అధికారులు, సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రులకి, ఎమ్మెల్యేలకి, ఎమ్మెల్సీలకి జీతాలు, మాజీలకి పెన్షన్లు పెంచుతున్న ప్రభుత్వానికి మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచడానికి చేతులు రావడం లేదు

## - మధ్యాహ్న భోజన కార్మికులు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలి - ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం




**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం పదవుల్లో ఉన్న మంత్రులకి, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీ లకి జీతాలు, అదే విధంగా మాజీలకి పెన్షన్లు పెంచుతున్న ప్రభుత్వానికి మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచడానికి చేతులు రావడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతా కల్పించి వారి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన నిర్వాహకులు సంఘం (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.స్రవంతి, ఎఐటియుసి జిల్లా కార్యదర్సులు డేగల అప్పలరాజు, పురం అప్పారావుల నేతృత్వంలో విజయనగరం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ధర్నా నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాలో ముఖ్య అతిథిగా హాజరైన ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ తీవ్రమైన ఇబ్బందులు అనుభవిస్తున్న ఎన్ని ప్రభుత్వాలు మారినా కానీ వాళ్ళకి న్యాయం జరగడం లేదని మండిపడ్డారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు ప్రస్తుతం ఇస్తున్న మెస్చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం గౌరవంగా ఇస్తున్న 3000 వేల రూపాయిలు ఏమేరకు సరిపోతాయో కూటమి పాలకులు చెప్పాలని మండిపడ్డారు. రోజుకి 100 రూపాయలతో ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. ఓ పక్కన నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నందువల్ల ప్రభుత్వం ఇస్తున్నటువంటి మెస్ ఛార్జీలు చాలా తక్కువగా చెల్లించకపోవడం వలన నిర్వాహకులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ప్రాథమిక పాఠశాలకు 20 రూపాయలు, ఉన్నత పాఠశాలకు 30 రూపాయలు మెస్ ఛార్జీలు పెంచాలని ఎఐటియసి డిమాండ్ చేస్తుందన్నారు. వంట నిర్వాహకులు సుమారు పాఠశాలలో ఆరు గంటల సమయం పని చేస్తున్నారు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనం చాలడం లేదు కాబట్టి వారికి కనీస 10,000 రూపాయలు గౌరవ వేతనం పెంచాలని ఏఐటీయుసీ డిమాండ్ చేస్తుందన్నారు. 9, 10 తరగతి పిల్లల హాజరును బట్టి గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తుంది. రాగి మాల్టు ఇచ్చి ఇప్పటికే ఐదు నెలలు అవుతుంది ఇప్పటివరకు మెస్ ఛార్జీలు చెల్లించలేదు తక్షణమే దాని వెస్ట్ చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సుమారు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న వంట నిర్వాహకులపై రాజకీయ ఒత్తిడి లేకుండా చేయాలని పనిచేస్తున్న వారిని ప్రభుత్వాలు మారిన తర్వాత తొలగించి కొత్తవారిని వేస్తామని స్థానిక రాజకీయ నాయకులు బెదిరింపులు ఆపకపోతే పర్యవసానం తీవ్రంగా ఉంటుందనీ హెచ్చరించారు. ఆ విధానంకి స్వస్తి పలకాలని అన్నారు. కార్మికుల్ని కొనసాగే విధంగా కార్మికులకు పని భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే అధికారులు పాలకులు కలుగుచేసుకుని పరిష్కారం చేయని యెడల ప్రత్యక్ష కార్యాచరణకు పూణుకొందుమని అశోక్ హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బి.నారాయణమ్మ, బి. రామలక్ష్మి, వి.లక్ష్మి, ఆర్.రమణమ్మ, సి.హెచ్ పద్మశ్రీ, డి.భవాని, పి.లక్ష్మి, జి.లక్ష్మి, ధనలక్ష్మి, విజయనగరం, జామి, అలమండ, భీమసింగి, బొండపల్లి, గంగచోళ్ళపెంట, జిన్నం, మరుపల్లి తదితర మండల, గ్రామాల నుంచి మధ్యాహ్న భోజన పథక కార్మికులు పాల్గొన్నారు.

# అనంతసాగరం పంచాయితీలో ఉండే మంచి నీటి, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలి : సి.పి.ఎం





**అనంతసాగరం, (రాజధాని వార్తలు):** అనంతసాగరం పంచాయితీలో ఉండే స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి ఎంపీడీఓ పి. ఐజాక్ ప్రవీణ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ అనంతసాగరం పంచాయతీలో ఇళ్లకు వచ్చే కొళాయి నీళ్ళు ఎర్రగా వస్తున్నాయని, వీధులలో ఉండే కరెంట్ స్తంభాలకు వీధి దీపాలు లేక ప్రజలు చీకట్లో నడుస్తున్నారని అన్నారు. అలాగే గిరిజన కాలని ప్రజలు మంచి నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ ఉండే బోరు చెడిపోయింది దాన్ని రిపేరు చేసి మంచి నీటి సమస్యను పరిష్కారం చేయాలన్నారు. అలాగే గిరిజన కాలని ఇళ్ళ మధ్య ఉండే వంకలో చెక్ డ్యామ్ గతంలో నిర్మించారని దాని వలన వర్షపు నీరు ఆగిపోవడం వలన వంక అవతలి వారు రావడానికి వీలు లేదని ఆ చెక్ డ్యామ్‌ను తొలగించాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీలో ఉండే అన్ని విధులకు సిమెంట్ రోడ్లు నిర్మించి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమస్యల పై స్పందించిన ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ ,పంచాయితీ కార్యదర్శి ఆంజనేయులు త్వరతిగతిన ఈ సమస్యలు అన్ని పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గిరిజన శాఖ కార్యదర్శి నాగులూరు వెంకటేష్, అంకయ్య, వంశీ, లక్ష్మయ్య, శివ,గంగులయ్య, మణి, పెంచలనరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ




**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** కర్ణ కమ్మ వీధి శంకర్ మఠంలో విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. వెంకటగిరి ప్రఖండ నూతన అధ్యక్షులుగా ఎస్ వెంకట శర్మ, ఉపాధ్యక్షులుగా అద్దంకి హేమ గాంధీ, ప్రఖండ కార్యదర్శిగా అలీమిలిమల్లికార్జున, సహ కార్యదర్శిగా కాసుల సుధాకర్, కోశాధ్యక్షులు కలపాటి హనుమంత్, జిల్లా ధర్మాచార్య సంపర్క్ నర్రా రవి, లీగల్ సెల్ దుప్పటి నాగమోహన్, సత్సంగ్ ప్రముఖ సుంకర రవి, విజయ్ కుమార్, విశేష సంపర్క్ చేవూరి రవీంద్ర, సేవా ప్రముఖ పొనుగోటి నరసింహారావు, గోరక్ష ప్రముఖ యారం శ్రీనివాసులు, అర్చక మటమందిర్ ప్రముఖ కిషోర్, గీతా ప్రముఖ అవ్వారు శ్రీనివాసులు, సామాజిక సమరసాత సాగి మురగయ్య, బజరంగ్ దళ్ అబ్బు ఋషి, ప్రసార ప్రముఖ తులసీరామ్ ఎందుకోవడం జరిగింది.

# మూల నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అలంకరణ



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవార్లకు ఉదయం ప్రత్యేకమైన సుగంధ ద్రవ్యాలతో అభిషేకము నిర్వ హించారు. మూల నక్షత్రం కావడంతో వివిధ దేవాలయాల్లో అమ్మవార్లకు సరస్వతి దేవి అలంకరణం నిర్వహించారు. కర్ణ కమ్మ వీధిలోని వెంకటేశ్వర స్వామికి శ్రీ బలరామాఅవతారం, కాత్యాయనీ దేవికి సరస్వతి దేవిగా, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సరస్వతి దేవి అలంకరణ, కన్యకా పరవేశ్వరి మూల విరాట్‌కు ముత్యాల కవచం అలంకరణ, ఎన్టీఆర్ కాలనీలోని ముత్యాలమ్మ అమ్మవారికి శ్రీ సరస్వతి దేవి అలంకరణం, వివిధ రూపాలలో అమ్మవార్లు భక్తులకు దర్శమిస్తూ అదేవిధంగా దేవస్థానం నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.







# సోమశిల జలాశయంలో 73.224 టి.ఎం.సిల నీరు నిల్వ

## - ఇన్ ఫ్లో :24,486 క్యూ సెక్కులు
## - ఔట్ ఫ్లో :31,750 క్యూసెక్కులు

**అనంతసాగరం, (రాజధాని వార్తలు):** సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం 24,486 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది..జలాశయం పూర్తి సామర్థ్యం 77.988 టి.ఎం.సిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 73.224టి.ఎం.సి ల నీరు నిల్వ ఉంది.జలాశయం నుంచి ఉత్తర కాలువకు 100 క్యూసెక్కుల నీరు, దక్షిణ కాలువ కు 6000 క్యూసెక్కుల నీరు, పెన్నాకు 25,620 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నట్లు జలాశయ అధికారులు తెలిపారు.

# సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అంకమ్మ తల్లి



**రాపూరు, (రాజధాని వార్తలు):** రాపూరు మండల పరిధిలోని తుమాయి గ్రామ సమీపంలో పోతుకొండ కింద స్వయంభువుగా వెలసి పూజ అందుకుంటున్న అంకమ్మ తల్లి దేవస్థానంలో 8 రోజు సరస్వతి దేవిగా, అంకమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు, దేవస్థాన కమిటీ వారు, పోతు కొండకు వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. భక్తులకు వినోదం కోసం కోలాటం, భజన పండరి భజనలు ఏర్పాటు చేశారు, ఈరోజు జరిగిన కార్యక్రమాలన్నికి ఉబయదాతలుగా రఘు రామిరెడ్డి-సుష్మ, నిరంజన్ రెడ్డి- సైలజ,నీతిన్ రెడ్డి, శ్రావ్య, సుమన్ రెడ్డి-అనూష, అభిషేక్ రెడ్డి-శ్రేయా,అభిజిత్ రెడ్డి- ప్రత్యూషా,కృష్ణా రెడ్డి, కుమారిసాయి అనున్య,దసరద రామిరెడ్డి-మోహన,రవి కుమార్-కవిత,అంకయ్య- విజయమ్మ,రవీంద్ర -శేషమ్మ,వినయ్ కుమార్-అనిత,అంకయ్య-శాంతమ్మ,మధుసూదన్ రెడ్డి- అంకమ్మ లు ఉబయదాతలుగా నిలిచారు.

# నమస్తే ప్రోగ్రాంని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి




**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** మున్సిపాలిటీలో కార్యాలయంలో కమి షనర్ వెంకటరామిరెడ్డి అధ్యక్షత నమస్తే వేస్ట్ పిక్కర్ కాంపోస్ట్ సంబంధించి నమస్తే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపాలిటీ నందు డంపింగ్ యార్డ్ చెత్త ఏరుకునే వారు ఊరు ఊరు తిరిగి ఆటోలో వేస్ట్ కలెక్ట్ చేసి వారు ఎంఆర్ ఎఫ్ కూలీలు ఆర్ఆర్ఆర్ సెంటర్లో పనిచేసేవారు గ్రామాల యందు చిక్కు వెంట్రుకలు వారి అందరికీ నమస్తే కార్యక్రమం గురించి తెలియజేయడం జరిగింది. వేస్ట్ కాంపోస్ట్ కింద టార్గెట్ గ్రూపులుగా వారి అందరిని గవర్నమెంట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వాళ్లు నమస్తే కార్యక్రమం ద్వారా వీరు అందరిని నమోదు ప్రక్రియ గురించి వీరికి కార్యక్రమంలో వచ్చే ఫలితాలు గురించి వివరించి నమస్తే ప్రోగ్రాంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వేస్ట్ని జీవన ఉపాధిగా చేసుకొని జీవించే వారం దరినీ విధిగా నమస్తే ప్రోగ్రాంలో నమోదు చేసుకోవాలని దీనిలో ఐడి కార్డులో పెన్షన్లు స్కాలర్షిప్‌లో ఐదు లక్షల ఆరోగ్య భీమా పిల్లలకి స్కాలర్షిప్లు మరియు ఈ కూలీలకు పిపిఈ కిట్లు 60 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్ బ్యాంకు రుణాలు వాహన వసతి సదుపాయాలు అన్ని ఉచితంగా పొందు పరచాలని వివరించారు. ఎస్పై సానిటర్ ఇన్స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ నమస్తే ప్రోగ్రామ్ గురించి అందరూ నమోదు చేసుకోవాలని 60 సంవత్సరాలు పైబడిన వారు తప్పకుండా జాయిన్ అవ్వాలని ఆర్ వి ఏ పీఎఫ్ పెన్షన్ వసతివివరించారు. ఏ ఈ సాయి మాట్లాడుతూ ఈ పథకం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నమస్తే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మారం భారతదేశంలో అమలు చేస్తున్నారని ఈ పథకం వేస్ట్ ద్వారా బ్రతికే వారికి స్వర్గ గ్రామం అని దీనిని మనం అందరం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .వెంకటగిరి మండలం స్వయం ఉపాధి ఒక వినుత వార్డు సానిటర్ సెక్రెటరీ ఆర్పిలు విధిగా నమస్తే ప్రోగ్రాంకి అవగాహన కల్పించాలని అన్నారు. నవజీవన ట్రస్ట్ స్టేట్ కోఆర్డినేటర్ మారుతి ప్రసాద్ నమస్తే ప్రోగ్రాం గురించి ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని దీనికి కావలసినవి ఆధార్ బ్యాంక్ అకౌంట్ ఫోన్ నెంబర్ లింక్ అయి ఉండాలని ఈ రెండిటితో అర్హత కలిగి ముఖ్యమని ప్రొఫైల్ గురించి తెలియజేశారు. కొంతమంది ప్రొఫైల్ కూడా చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటగిరి కోఆర్డినేటర్ వై గౌరీ, తిరుపతి కోఆర్డినేటర్ పార్వతి డాక్టర్ సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, వార్డు సెక్రటరీలు మరియు యూనియన్ నాయకులు, అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# సరస్వతి దేవిగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి



**రాపూరు, (రాజధాని వార్తలు):** రాపూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవగ్రహములు, లలిత సప్తశత పారాయణం, సహస్రనామ పూజా కార్యక్రమాలలో భక్తులు పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గునుపూటి కోటేశ్వరరావు- అనురాధ, వెంకటే శ్వర్లు- గురుజాక్షి, కామిశెట్టి నారాయణ - శ్రీలక్ష్మి తదితరులు ఉభయ కర్తలుగా వ్యవహరించారు.

# అభివృద్ధి కోసం సహకరిస్తా : నేదురుమల్లి హాట్ కామెంట్స్



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** తన నివాసంలో మీడియా సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,ఎమ్మెల్యే కురుగొండ్ల రామ కృష్ణ వీరిద్దరిపై మండిపడ్డారు.నియోజకవర్గ అభివృద్ధికి వైసిపి ఇన్చార్జి అభ్యర్థిగా సహకరిస్తానని అన్నారు.వెంకటగిరి మున్సి పాలిటీ అభివృద్ధికు సమ్మర్ స్టోరేజ్ త్రాగునీరు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుబంధంగా అమృత 2.0 గ్రాంట్ నిధులు రూ, 110 కోట్లు మంజూరు. సిద్ధంగా ఉన్నాయి.ఆనాడు వైసీపీ ఎమ్మెల్యే ప్రస్తుతం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తెలుగు దేశం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అమృత 2.0 నిధులు ప్రభుత్వం నుంచి ఒత్తిడి తెచ్చి వెంకటగిరి ప్రజలకు త్రాగునీటి దాహార్తి తీర్చమని స్థానికులు అడుగుతున్నారు. దక్కిలి మండలం ఆల్తురుపాడు ఎత్తిపోతల రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఆనాడు ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డి పనులు నిలిపివేశారు. తెలుగుదేశం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఎన్నికల్లో ప్రజల కోసం రైతాంగం కోసం ఇచ్చిన హామీలు పూర్తి చేస్తానని మాట ఇచ్చారు ఆ మాట నిలుపుకోవాలి డిమాండ్ చేశారు.పోలేరమ్మ జాతర రాష్ట్ర పండగకు వైసిపి ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. రామ్‌కుమార్ రెడ్డి కృషి వల్లే జాతరకు ప్రభుత్వ నుంచి నిధులు మంజూరు అయ్యాయి. వెంకటగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం, జాతర నిర్వహణకు వైసీపీ కౌన్సిలర్లు 42 లక్షలకు అజెండాకు ఆమోదం తెలిపారు. పట్ట ణాభివృద్ధికి 25 మంది కౌన్సిలర్లు ఆమోదాలతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుంది.

# వైసిపి డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ప్రారంభించిన నేదురుమల్లి



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** నియోజవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తన పార్టీ కార్యాలయంలో నియోజక స్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు.వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వైసీపీ కార్యకర్తలకు నాయకులకు భద్రత భరోసా అండగా వైసీపీ డిజిటల్ బుక్ ఆన్లైన్ స్కాన్ విధానాన్ని ప్రవేశపెట్టారు. వెంకటగిరి నియోజవర్గం ఇన్చార్జి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుంది.వైసీపీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపు తున్నారు వేధింపులు హత్యలు అరాచకం రాష్ట్రంలో ఎక్కువైనాయి. వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ లో తమ ఇబ్బంది పెట్టిన వారిని ఫిర్యాదు రూపంలో నమోదు చేసు కొని వైసీపీ ప్రభుత్వ ఏర్పడక అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీల్లో ప్రారంభించారు. నేడు అనుభవం ఉన్న 14 ఏళ్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడు రాని ఆలోచన నేడు ప్రైవేటు మెడికల్ కాలేజీలను పిపిపి విధానంతో రద్దుచేయుటకు ప్రయత్నాలు చేస్తున్నారని దీనిపైన వైసిపి పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. వైసిపి పార్టీ ప్రభుత్వ హామీలపై నిరంతరం ప్రజల పక్షాన నినాదాలు చేస్తూ పోరాటాలు కొనసాగిస్తూ హామీలపై అమలు చేయాలని ప్రభుత్వం పై నిరంతరం ఉద్యమాలు చేస్తుంది. 2027లో జెమిలి ఎన్నికలు తథ్యం అని అన్నారు వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తపరిచారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఅ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# టిటిడి తరపున కొల్హాపూర్ మహాలక్ష్మీ అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

**- బోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడుతో కలిసి పట్టు వస్త్రాలు సమర్పించిన వేమిరెడ్డి దంపతులు**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో వెలిసిన శ్రీ మహాలక్ష్మి అంబాబాయ్ అమ్మవారికి సారె, పట్టు వస్త్రాలు సమర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం టిటిడి బోర్డు ఛైర్మన్ బి.ఆర్ నాయుడు సారథ్యంలో ఇతర బోర్డు మెంబర్లు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొల్హాపూర్ వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పట్టువస్త్రాలను, సారెను సమర్పించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న టిటిడి బోర్డు సభ్యులకు ఆలయ అధికారులు, సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న వారు.. టిటిడి తరపున తీసుకువచ్చిన పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులను, ఇతర సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# మిస్ సౌత్ ఇండియా నవీన శెట్టికి ఘన సన్మానం

**- 25 కళా సంఘాల అధినేత అమరావతి కృష్ణారెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నుంచి మిస్ సౌత్ ఇండియా, మిస్ ఆంధ్రగా ఎంపికైన నవీనశెట్టి సన్మాన కార్యక్రమం నెల్లూరు నగరంలోని తేజస్విని గ్రాండ్‌లో నిర్వహించారు. 25 కళా సంఘాల అధ్యక్షులు హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అమరావతి కృష్ణారెడ్డి, ప్రముఖ సైకాలజిస్ట్ అభిషేక్ సింగంశెట్టి, వైయస్ఆర్సీపీ యువజన విభాగం అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, మిస్సెస్ నెల్లూరు వాయుగండ్ల సుప్రియ, న్యూట్రీషియనిస్ట్ మహాలక్ష్మి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువులు మాట్లాడుతూ మిస్ సౌత్ ఇండియా, మిస్ ఆంధ్ర విజేతగా నవీన శెట్టి నిలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నవీనని ఆదర్శంగా తీసుకొని నేటి యువత మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. నెల్లూరు కీర్తి ప్రతిష్టలను నవీన మరింత పెంపొందించిందన్నారు.

# పని ఒత్తిడిని జయించేందుకు క్రీడలు అవసరం

**- రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి, పని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తెలియజేశారు. నెల్లూరులోని బుజబుజ నెల్లూరు క్రికెట్ స్టేడియంలో జిల్లా మెడికల్ రిప్రెసెంటేటివ్ అధ్యక్షులు బి శివారెడ్డి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ సీజన్ వన్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బ్యాట్ పట్టి సిక్స్ కొట్టి టోర్నమెంట్‌ను క్రీడాకారుల హర్షధ్వనుల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా ఆయన టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ లేకిన్, ఎం.వేణు, సన్నీలతో కలిసి టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వేమిరెడ్డి క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామి రెడ్డి మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి, పని ఒత్తిడిని జయించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

మెడికల్ రిప్రజెంటేటివ్ లు ప్రతినిత్యం పని ఒత్తిడితో బిజీ బిజీగా ఉంటారని, అలాంటి వారిని మాన సికంగా దృఢత్వం చేసేందుకు క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేసిన జిల్లా అధ్యక్షులు శివారెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం జిల్లా మెడికల్ రిప్రజెంటేటివ్ అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల మెడికల్ రిప్రజెంటేటివ్ ఐదు టీములుగా ఏర్పడి టోర్నమెంట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. మెడికల్ అసోసియేషన్‌ని టిడిపి అనుబంధ సంస్థగా చేయ దానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పట్టాభి రామిరెడ్డిని ఆయన కోరారు.

# సరస్వతి దేవిగా పోలేరమ్మ తల్లి

**మనుబోలు, (రాజధాని వార్తలు):** మనుబోలు కోదండరాంపురం దేవాంగుల వీధిలో వెలసివున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి యొక్క దేవస్థానం వద్ద దేవి శరన్నవరాత్రులు సందర్భంగా పోలేరమ్మకు సుగంధ ద్రవ్యాలతో పసుపు కుంకుమలతో పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఉభయ దాతలకు ఆరూరు అనిల్ కుమార్ రెడ్డి అనిత వ్యవహరించారు అధిక సంఖ్యలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.



Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan